# అంగరంగ వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

భద్రాచలం, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): భద్రాచలంలో శ్రీరాముడు పట్టాభిషిక్తుడయ్యారు. అంగరంగ వైభవంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలోని మిథిలా ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేకం వేడుక భక్తులను అలరించింది. తొలుత రామాలయం భద్రుని మండపంలో అర్చక స్వాములు స్వామివారి పాదుకలకు అభిషేకం జరిపారు. రాజ లాంఛనాలతో పవిత్ర పావన గౌతమీ నదీ తీరం నుంచి తీర్థములు తీసుకొచ్చారు. భాజా భజంత్రీల సందడి, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటంతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఊరేగింపుగా మిథిలా ప్రాంగణానికి తీసుకొచ్చారు. శిల్పకళా శోభిత కళ్యాణ మండపంపై స్వామివారు ఆశీనులయ్యారు. అర్చక స్వాములు తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. స్వామివారికి పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణం ధరింపచేశారు. శ్రీరామ పట్టాభిషేక పారాయణం గావించారు. ఈ సందర్భంగా ఋుగ్వేదము, యజుర్వేదం, సామవేదం, ఆదరణ వేదం, విష్ణు పురాణం, భగవత్ శాస్త్రం తదితర పారాయణములు గావించారు. పుష్కర నదీ జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ చేశారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ గావించారు. మొత్తం 11 శ్లోకాలను పఠించి స్వామివారికి హారతి ఇచ్చారు. అర్చక స్వాములు భక్తులచే పలు స్తోత్రాలను పఠింపజేశారు. శ్రీరామ నామ స్మరణలతో మిథిలా ప్రాంగణం ప్రతిధ్వనించింది. పట్టాభిషేకం అనంతరం భక్తులపై అర్చక స్వాములు పుణ్య నదీ జలాలను చల్లారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మహోత్సవాన్ని ఆద్యంతం తిలకించారు. తొలుత రామాలయంలో గవర్నర్ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం, ఇల్లెందు ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్, రామాలయం ఈవో రమాదేవి తదితరులు పట్టాభిషేకం వేడుకలో పాల్గొన్నారు. కాగా గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య వేడుకలైన శ్రీ సీతారాముల వారి కళ్యాణం, శ్రీ రామ పట్టాభిషేకానికి దేశ నలుమూలల నుంచి హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్, రామాలయం ఈవో రమాదేవి తదితరులు పట్టాభిషేకం వేడుకలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య వేడుకలైన శ్రీ సీతారాముల వారి కళ్యాణం, శ్రీ రామ పట్టాభిషేకానికి దేశ నలుమూలల నుంచి హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు. ఈ వేడుకల విజయవంతంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కీలక భూమిక పోషించారు





# తెలంగాణలో ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం



హైదరాబాద్, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. సోమవారం మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎండలు మండిపోగా ఆ తర్వాత ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఈ క్రమంలో తెలంగాణకు వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ ప్రకటన చేసింది. అంతేకాదు.. పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ కూడా జారీ చేసింది. రాగల రెండు గంటల్లో హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. భద్రాది కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్, మహబూబ్ నగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, రంగారెడ్డి, సిద్దిపేట్, వికారాబాద్ జిల్లాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో రాబోయే 3 రోజుల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. నగర ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.

# పూలే విగ్రహా ఏర్పాటును డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత దీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం నాడు దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాట్లను సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ పరిశీలించారు. బీసీల ఆత్మ బంధువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చాలాకాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విదితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. విగ్రహ ఏర్పాటుపై ఈ నెల 11న పూలే జయంతిలోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బొల్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామ చోటుచేసుకుంది. ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ప్రభాకర్ రావే కీలకమని పోలీసుల దర్యాప్తునకు సహకరించేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయడంతో ప్రభాకర్ రావు హైకోర్టును ఆశ్రయించాడని వివరించారు. ఐపీఎస్ అధికారిగా విరమణ పొంది. చట్టపరంగా దర్యాప్తునకు సహకరించడం లేదని తెలిపారు. హైదరాబాద్ వస్తున్నానని గతంలో ట్రయల్‌కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారనీ వివరించారు. ఎస్ఐబీలో ఎస్వోటీని నెలకొల్పింది ప్రభాకర్ రావేనని, ఆయన ఆధ్వర్యంలోనే పని చేసిందని తెలిపారు. ఫోన్‌లు ట్యాప్ చేయడమే లక్ష్యంగా ఎస్వోటీ విధులు నిర్వహించిందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడి ప్రతిపక్షాలను, కొందరు అధికారులు వ్యాపారులు, రియల్టర్లను బెదిరించి డబ్బు వసూలు చేసినట్లు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది.

# హెచ్సీయు విద్యార్థులపై కేసులను ఉపసంహరించుకోవాలి

హైదరాబాద్, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (%ఎజఖ%) విద్యార్థులపై నమోదు చేసిన కేసుల అంశంలో తెలంగాణా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు జారీ చేశారు. యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన సోమవారం పోలీసు అధికారులను ఆదేశించారు. ఈమేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో %ఎజఖ% టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్ తో కేబినెట్ సబ్ కమిటీ సభ్యులైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబులతో కలిసి నిర్వహించిన చర్చల అనంతరం డిప్యూటీ సీఎం ఆయా ఆదేశాలు జారీ చేశారు. జ్యుడిషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని భట్టి సూచించారు. కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయవలసిందిగా న్యాయశాఖ అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఇంటెలిజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి, న్యాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రోజు రోజుకు జోరందుకుంటున్న మద్యం అమ్మకాలు

హైదరాబాద్, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మద్యం అమ్మకాలు రోజు రోజుకు జోరందుకుంటున్నాయి. ముఖ్యంగా ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. గత ఏడాదితో పోల్చితే 7 శాతం మద్యం అమ్మకాలు పెరిగినట్టుగా అధికారులు వెల్లడించారు. 2024-25 ప్రొహిబిషన్ ఎక్సైజ్ కి 34,600 కోట్ల ఆదాయం వచ్చినట్టు తెలిపారు. కొత్త మద్యం దుకాణాల కోసం దరఖాస్తుల రూపంలో ఆదాయం రూ.264.50 కోట్లు వచ్చిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో పన్నుల రూపంలో ఎక్సైజ్ శాఖకు రూ.70000 కోట్ల సొమ్ము వచ్చిందని వెల్లడించారు. 2024-25లో సంవత్సరంలో 531 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోల్చితే.. బీర్ల అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల కనిపించిందని తెలిపారు. బీర్ల కంపెనీలు 15 రోజుల పాటు సరఫరా నిలిపి వేయడంతో తగ్గుదల కనిపించింది. బీర్ల ధరలు పెంచడంతో బీర్ల అమ్మకాలు కొద్ది మేరకు తగ్గిపోయాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2 శాతం లిక్కర్ సేల్స్ పెరిగాయి. గతంలతో పోల్చితే ప్రతీ ఏడాది మాదిరిగానే తెలంగాణలో మద్యం అమ్మకాల్లో పెరుగుదల కనిపించిందని అధికారులు తెలిపారు.



# 12 వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ భర్తీకి గ్రీన్ సిగ్నల్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఎట్టకేలకు రేవంత్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గత 12 ఏళ్లుగా ఎదురు చూస్తున్న సమస్యను ఒక్క సంతకంతో ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు కొత్త మార్గదర్శకాలను రూపొందిస్తూ జీఓ21 కూడా జారీ చేసింది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నియమించిన ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సులను ఆమోదిస్తూ మార్గదర్శకాలను నిర్దేశించింది. దీని ప్రకారం మొత్తం మూడు దశల్లో ఈ నియామక ప్రక్రియను పూర్తి చేస్తారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలు ఈ మార్గదర్శకాలను పాలకమండళ్ల సమావేశంలో ఆమోదించాల్సి ఉంటుంది. నియామకాల సమయంలో తెలంగాణ రాష్ట్ర రిజర్వేషన్, రోస్టర్ విధానాలను కచ్చితంగా పాటించాలి. ప్రతి దశ తర్వాత అభ్యర్థుల జాబితా, మార్కులు అధికారిక వెబ్‌సైట్లలో పొందుపరచాలి. 1:10 నిష్పత్తిలో అంటే ఒక్కోపోస్టుకు 10 మంది చొప్పున రెండోదశకు పంపిస్తారు. అక్కడి నుంచి 1:5 నిష్పత్తిలో ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. అయితే మొత్తం ఖాళీల్లో కేవలం సగమే భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

**నియామక ప్రక్రియలో మూడు దశలు ఇవే**

తొలిదశలో అకడమిక్ రికార్డ్, పరిశోధన ప్రదర్శన ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిస్తారు. రెండో దశలో విషయ పరిజ్ఞానం, బోధన నైపుణ్యాలను పరిశీలిస్తారు. ఇందులో 30 మార్కులు కేటాయిస్తారు. ఇక చివరి దశ అయిన ఇంటర్వ్యూకి 20 మార్కులుంటాయి. వీసీ అధ్యక్షతన ఎంపిక కమిటీ ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయి. అభ్యర్థి పరిజ్ఞానం, సబ్జెక్టు ప్రజెంటేషన్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్, వ్యక్తిత్వం మూడో దశలో అంచనా వేసి మార్కులిస్తారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యాశాఖ పరిధిలో మొత్తం 12 యూనివర్సిటీలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 2,817 మంజూరు పోస్టులున్నాయి. వాటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 1524 ఉండగా.. వాటిల్లో ప్రస్తుతం 463 మంది పనిచేస్తున్నారు. మిగిలిన 1061 పోస్టులు ఖాళీ ఏర్పడుతుంది. ప్రస్తుతం సర్కార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను మాత్రమే భర్తీ చేసేందుకు ఆమోదం తెలిపింది. అందులోనూ మొత్తం ఒకేసారి భర్తీ చేయకుండా.. కేవలం సగం పోస్టులే తొలుత భర్తీ చేస్తామని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పోస్టులు ఎందుకు భర్తీ చేయడంలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనికి ప్రభుత్వం నుంచి ఏ విధమైన సమాధానం వస్తుందో వేచి చూడాలి.

# దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో నేడు తుది తీర్పు

మొదటి పేజీ తరువాయి

నిందితుడు రియాజ్ భత్కల్ ఇంకా పరారీలోనే ఉన్నాడు. అయితే, ఈ శిక్షను సవాల్ చేస్తూ నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. నిందితుల పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, మంగళవారం తుది తీర్పు ఇవ్వనున్నది. కోర్టు ఎలాంటి తీర్పును వెలువరిస్తుందో తనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 21న ఫిబ్రవరి 2013లో దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లు సంభవించాయి. ఎన్ఐఏ రంగంలోకి దిగి విచారణ జరిపింది. విచారణలో 157 మంది సాక్ష్యాలను రికార్డు చేసింది. ఈ ఘటనలో ఇండియన్ ముజాహిద్ ఉగ్రసంస్థ సహ వ్యవస్థాపకుడు యాసిన్ భత్కల్ ప్రధాన నిందితుడిగా తేలింది. నిందుల్లో అసదుల్లా అక్తర్, వకాస్, తెహసీన్ అక్తర్, ఎజాజ్ షేక్, సయ్యద్ మక్బూల్‌ని నిందితులుగా గుర్తించారు. మూడేళ్లు ఈ కేసులు విచారించిన ఎన్ఐఏ స్పెషల్ కోర్టు విచారణ తర్వాత నిందితులకు మరణశిక్షను విధిస్తూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన యాసిన్ భత్కల్‌ను 2013లో నేపాల్ సరిహద్దుల్లో పట్టుకున్నారు. ఢిల్లీ, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసు సహా పలు కేసుల్లో దోషిగా తేలగా తిహార్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు.

# ఆర్టీసీలో మోగనున్న సమ్మె సైరన్

మొదటి పేజీ తరువాయి

బహిష్కరిస్తున్నట్లు నోటీసుల్లో తెలిపారు. కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ సంఘాలు ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేశాయి. 2023 జనవరి 27న తొలిసారి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసులు ఇచ్చింది. యాజమాన్యం, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మరోసారి సమ్మె నోటీసులు ఇచ్చాయి కార్మిక సంఘాలు. జేఏసీగా ఏర్పడిన కార్మిక సంఘాలన్నీ 21 డిమాండ్లతో సమ్మె నోటీసులు ఇచ్చాయి. మరో నెల రోజుల్లో తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్తామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్ల పరిష్కారంపై గత రెండు మూడు నెలలుగా కార్మిక సంఘాలు కోరుతున్నా.. ఆర్టీసీ యాజమాన్యం నుంచి కానీ ప్రభుత్వం నుంచి కానీ సానుకూల స్పందన రాకపోవడంతో వచ్చే నెల 6వ తేదీ అర్థరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెలో పాల్గొనాలని జేఏసీ తీర్మానం చేసింది. ఈ క్రమంలోనే ఆర్టీసీ




ఎండీకి సమ్మె నోటీసులు ఇచ్చారు. 21 డిమాండ్లలో ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించడం ఉన్నాయి. దీనిపై ప్రభుత్వం ఇప్పటివరకు ప్రక్రియ ప్రారంభించలేదు. మరోవైపు ఆర్టీసీ ఉద్యోగులకు నెల నెల జీతాలు ఇవ్వడంలో జాప్యం జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. వేతన సవరణ జరిగినా అరియర్స్ ఇప్పటివరకు ఇవ్వలేదని వాపోయారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే బకాయిలు అందడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆర్టీసీ కార్మికులపై పని భారం పెరిగిపోయిందన్నారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలని కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

# ఏప్రిల్ 11న వరంగల్లో మెగా జాబ్ మేళా

హైదరాబాద్, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): ఏప్రిల్ 11న వరంగల్ పట్టణంలో టాస్క్ సంస్థ ఆధ్వర్యంలో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొండా సురేఖ(%వీఱఅఱరవతీ ఖశీఅఖు ూబతీవఎష్ట్రు%) పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో జాబ్ మేళా నిర్వాహకులు, ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సింహ, సీఆర్ఓ ప్రదీప్ రెడ్డి, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి ఓఎస్డీ నార్ల సుమంత్, స్పెషల్ ఆఫీసర్ శ్రీరాముల శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, ఈ జాబ్ మేళల(%జీశీఎ వీవశ్రీఖ%)కు హాజరవుతున్న కంపెనీల వివరాలు మంత్రి సురేఖకి వారు వివరించారు. అయితే, అత్యధిక నిరుద్యోగ యువతకి ఈ జాబ్ మేళను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి వారికి సూచించారు. జాబ్ మేళా కి హాజరయ్యే వారికి భోజనం, మంచి నీటి ఏర్పాటు చేయాలని.. అందుకోసం తాను వ్యక్తిగతంగా ఆర్థికంగా కూడా సహకారం అందిస్తానని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో.. ఎండలు బాగా ఉన్నాయని.. జాబ్ మేళాకు హాజరయ్యే వారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలంటే వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. అక్కడ రెండు లేదా మూడు అంబులెన్స్ కూడా జాబ్ మేళా



వద్ద ఉంచాలని ఎవరికైనా నిరుద్యోగులకు ఆ సమయంలో అనారోగ్యం లేదా అస్వస్థత ఏర్పడితే వాటి ద్వారా వారికి వైద్య సదుపాయం అందించవచ్చని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్, పోలీసులు, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులతో సమన్వయం చేసుకొని ఎటువంటి ఇబ్బంది రాకుండా పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసుకునేందుకు తగిన ప్రణాళికలు రచించాలని మంత్రి సురేఖ వెల్లడించారు. కాగా, వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే వివరాలను మంత్రి స్వయంగా తెలుసుకున్నారు. నిర్వాహకులు ఇటీవల మంత్రి చేత విడుదల చేయించిన పోస్టర్‌లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్

# గ్యాస్ సిలిండర్ మరింత భారం

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): వంట గ్యాస్ సిలిండర్ మరింత భారమైంది. గృహ అవసరాలకు వినియోగిస్తున్న 14.2 కిలోల ఎల్పీజీ సిలిండర్ పై కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత ధరకు మరో రూ. 50 పెంచింది. ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్ దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పెంచిన ధర ఉజ్వల పథకం లబ్ధిదారులకూ వర్తిస్తుందని కూడా పేర్కొన్నారు. వాణిజ్య అవసరాలకు వినియోగించే సిలిండర్ ధరను గత వారంలో 41 రూపాయల మేరకు తగ్గించిన విషయం విదితమే. అయితే రాష్ట్రాల వారీగా ఈ తగ్గింపులో మార్పులు ఉంటాయని కూడా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం పెట్రోల్, డీజిల్ పై రూ. 2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని కేంద్రం పెంచింది. కానీ ఈ భారం చమురు మార్కెటింగ్ కంపెనీలే భరిస్తాయని వెల్లడించింది. కాగా పెరిగిన ధరలు రేపటి (ఏప్రిల్ 8) నుంచి అమలులోకి వస్తాయని కేంద్రం తన నోటిఫికేషన్ లో తెలిపింది.



# ప్రజావాణి దరఖాస్తులకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## అజ్ఞాతం వీడి మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవండి

### లొంగిపోయిన మహిళకు రివార్డ్ అందజేత

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



వరంగల్, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): మావోయిస్టులు అజ్ఞాత వీడి జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. గత ఫిబ్రవరి 21వ తారీఖున వరంగల్ పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు వంజం కేశే అలియాస్ జెన్నీకి ఆమె పై ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల రివార్డ్ను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన మహిళా మావోయిస్టుకి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అడవి బాట పట్టిన మావోయిస్టులు హింసను వదిలి జనం మధ్యలోకి రావాలని, లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అందుకొని మీ కుటుంబాలతో ప్రశాంతంగా కొనసాగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, తిరుమల్, కాజిపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంత చేయాలని హనుమకొండ జిల్లా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. సోమవారం పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో వారు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 27 నిర్వహించే రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభం కానున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయిందన్నారు. ప్రజలుకూడ కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని గ్రహించారు. ప్రజలకు భయపడే స్థానిక సంస్థ ఎన్నికలకు నిర్వహించలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. రజతోత్సవ సభకు నియోజకవర్గం నుండి 25వేల మంది పార్టీ శ్రేణులు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఆ సభను ఉద్దేశించే నేడు పరకాల పట్టణ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. వార్డుల వారిగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ నాయకులు కొంత కాలం ఓపిగ్గా ఉండాలన్నారు. రానున్న రోజులు బిఆర్ఎస్ పార్టీవేనని అన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడాల్సింది లేదన్నారు.మీకు అండగా నేనుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ చైర్మన్లు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బీసీనీ ప్రకటించాలి

### బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్




దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్07(తీన్మార్ న్యూస్) : పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బీసీనీ ప్రకటించాలని బీసీ సమాజ్ ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశాడు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో కార్పొరేషన్ చైర్మన్ ల పదవుల్లో గాని నామినేటెడ్ పోస్టులో గాని ఇతర ప్రాధాన్యత గల పోస్టుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.ఇటీవల ప్రకటించిన రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పోస్టుల్లో కూడా బీసీలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి తీవ్ర నిరాశనే మిగిలిందన్నారు.పాలమూరు జిల్లాలో మూడా చైర్మన్ మినహా మిగతా అన్ని ప్రాధాన్యత కమిటీలలో రెడ్డి వర్గానికి అత్యధిక ప్రాముఖ్యతను ఇచ్చారని తెలియజేస్తూ ప్రస్తుతం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా,ఎమ్మెల్యేగా రెండు బాధ్యతలు నిర్వహిస్తున్నాడని, కాబట్టి జిల్లా అధ్యక్షునిగా బీసీలకు అప్పగించాలని బీసీ సమాజ్ డిమాండ్ చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని మొదటినుంచి పార్టీలు మారకుండా ఉంటూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపులో తన వంతు పాత్రను పోషించిన సంజీవ్ ముదిరాజ్ కు అధ్యక్ష పదవికి అర్హుడని అదేవిధంగా న్యాయవాదిగా, కాంగ్రెస్ పార్టీలో ఉంటున్నా మరో బీసీ నాయకుడు ఎన్.పి.వెంకటేష్ కూడా అధ్యక్షునిగా అన్ని అర్హతలు ఉన్నాయన్నారు.వీరిలో ఒకరికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినట్లయితే బీసీలకు గుర్తింపు ఇచ్చినవాళ్లు అవుతారని అన్నారు.

## ఈ నెల 9న పట్టుబడ్డ వాహనాల వేలం

### పరకాల ఎక్సయిజ్ సీఐ పీ. తాతాజీ

పరకాల, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వివిధ నేరాలపై పట్టుబడిన వాహనాలను జిల్లా ప్రో ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ ఆదేశాల ప్రకారం ఈ నెల 9న (బుధవారం) ఉదయం 11:00 గంటలకు ప్రో. ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వేలం వేయనున్నట్లు పరకాల ఎక్సయిజ్ సీఐ పీ. తాతాజీ తెలిపారు. కావున ఆసక్తి కలిగినవారు ప్రో. ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వాహనం అప్ సెట్ ప్రైస్ పై 50 శాతం డిపాజిట్ గా చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని అన్నారు.

### వేసవిలో త్రాగునీరు సరఫరకు చర్యలు తీసుకోవాలి

### రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల వివరాలను అధికారులు పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. కురవి మండలం, రాజోలు గ్రామానికి చెందిన తాటిపాముల వర్ధయ్య తన భార్య ఉపాధి హామీ పనులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిందని ప్రభుత్వం నుండి ఏదైనా ఆర్థిక సహాయం చేయాలని దరఖాస్తు చేసారు. గూడూరు మండలం, ఏపూరి గ్రామానికి చెందిన బానోతు చందు మండలంలో అక్రమంగా ఫంక్షన్ హాలు నిర్మించారని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేశారు.

తొర్రూరు మండలం కాకతీయ కాలనీకి చెందిన దాసరోజు వినోద తాను నిరుపేద కుటుంబానికి చెందిన వారిని అని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా తనకు ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేశారు. జిల్లాలోని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రాధాన్యత కల్పించాలని, గిరిజన జర్నలిస్టు పిల్లలకు ఈఎంఆర్ఎస్ పాఠశాలలో విద్య కల్పించాలని దరఖాస్తు చేశారు. ఈ సోమవారం రెవెన్యూ విభాగానికి చెందిన దరఖాస్తులు (37), డి ఆర్ డి ఏ (5), వ్యవసాయం, (3) బీసీ వెల్ఫే ర్ (2), పంచాయతీరాజ్ (4), ఇలా వివిధ విభాగాలకు చెంది చెందిన మొత్తం (75) దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డివిహెచ్ఓ డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డిహెచ్ఓ జి.మరియన్న డిపిఓ హరిప్రసాద్, డిడబ్ల్యూఓ దేశీ రామ్, మెప్మా పీడీ విజయ, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిడబ్ల్యూఓ ధనమ్మ, ఏడి మైనింగ్ వెంకటరమణ, మత్స్యశాఖ అధికారి వీరన్న, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, ఏడి రాజేశం, ఉపాధి కల్పన అధికారి రజిత, ఈడబ్ల్యూఐడిసి డిఈ అరుణ్ కుమార్, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేటర్ ఈడి శ్రీనివాస్, ఎల్డిఎం మూర్తి, డిఎం మార్కెటింగ్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని మండలాల నుండి ఉప తహసిల్దార్ లు, మున్సిపల్ మేనేజర్లు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అల్వాల్ లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి ఆవిర్భవించింది : ఏర్పుల రాములు యాదవ్.

### రేషన్ బియ్యం లో అధిక వాటా కేంద్ర ప్రభుత్వానిది : ముప్పురి చెన్నయ్య.





పెద్దమందడి తీన్మార్ న్యూస్ ఏప్రిల్ 07 : వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ 46 వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా అల్వాల్ గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షడు ఏర్పుల రాములు యాదవ్ బిజెపి జెండా నీ ఆవిష్కరణ చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ..... జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో పార్టీ బీజేపీగా అవతరించింది అన్నారు.అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు ముప్పురీ చెన్నయ్య పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకంలో కూడా బీజేపీ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుందని, ఇప్పటి వరకు అందించిన ఉచిత బియ్యంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత అంటే తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 76 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా 2.80 కోట్ల పేద ప్రజలకు లబ్ధిచేకూరుతుందన్నారు. కేంద్రప్రభుత్వం సుమారు 56 శాతం బరిస్తోందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 44 శాతం మాత్రమే.బరిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని రేషన్ షాపుల్లో ఎక్కడ కూడా మోదీ పేరు కానీ, ఆయన ఫొటో కానీ పెట్టలేదన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకంలో కూడా కేంద్ర ప్రభుత్వం వాటా 41శాతం ఉందని, ఈ పథకం ద్వార రాష్ట్ర ప్రభుత్వానికి భారం అధికంగా పడుతుందన్నారు. దీనికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు చేసే హడావిడి అంతాఇంతా కాదన్నారు. మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఇచ్చినట్టే ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో రాంరెడ్డి రాజశేఖర్ రెడ్డి, లక్ష్మి కాంత రెడ్డి,సుదర్శన్ రెడ్డి,నక్క ఉదయ్ యాదవ్, పురుషోత్తం. రాజు యాదవ్, వంశి యాదవ్, సతీష్ యాదవ్, టి.రాజు యాదవ్,స్వాతి,విఠల్ రెడ్డి, కార్యదర్శి రాము,ప్రదాన కార్యదర్శి మధు.సోషల్ మీడియ కన్వీనర్ వెంకటేష్ ,తదితర గ్రామస్తులు పాల్గొనీ స్వీట్లు తినిపించుకున్నారు.

## పుష్కరాల పనులు మే 4 వరకు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): నిర్మాణంలో ఉన్న పుష్కరాల పనులన్ని మే 4వ తేదీ వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. మొదటగా విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంప్ నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న నిర్మాణ పనులను, శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న మరుగు దొడ్ల పనులను పరిశీలించి, అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల పనులను, విద్యుత్ స్థంబాల ఏర్పాటు, పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, నిర్మాణ పనులను ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా నిర్మిస్తున్న మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఈ.ఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే నెలలో కాళేశ్వరంలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొన్ని చోట్ల శాశ్వత ప్రాతిపదికన పనుల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని త్వరిత గతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మరుగు దొడ్లు, మంచి నీరు, పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్ళ ఏర్పాటు చేయాలని మే 4వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, డీపీఓ నారాయణ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్ అధికారులు, దేవస్థానం ఈ.ఓ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఓవర్సీస్ పథకమునకు ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): 2025-26 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయములల్లో ఉన్నత విద్యను అభ్య సించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుచున్న అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము ద్వారా షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు రూపాయలు 20 లక్షలు స్కాలర్ షిప్ అందించుటకు నిర్ణయించడమైనదని, యు.యస్.ఎ, యు.కె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వ విద్యాలయములల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న ఎస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి ఆధికారి మహబూబాబాద్ ఎం. నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు సంబంధించిన అభ్యర్థుల అర్హతలు: (1) తెలంగాణకు చెందిన ఎస్సీ కులమునకు చెందినవారై ఉండాలి.

(2). సంవత్సరము ఆదాయము 5.00 లక్షలకు మించకుండ ఉండాలి.

(3). పి.జి చదవడానికి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ప్రథమ శ్రేణిలో మార్కులు వచ్చి ఉండాలి.

(4). TOEFL/IELTS/GRE/GMAT నందు అర్హత కలిగి ఉండాలి.


(5). పాస్ పోర్ట్ నందు విసా అర్హత కలిగి ఉండాలి.

(6). విదేశీ విశ్వ విద్యాలయము నందు అడ్మిషన్ పొంది ఉండాలి. (7). ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకము నకు అర్హులని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కావున జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఈ పాస్ వెబ్ సైట్లో www.telanganaepass.cgg.gov.inలో తేది: 19-05-2025 వ వరకు ధరఖాస్తు చేసుకోగలరని అన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత

### ప్రతీ దరఖాస్తుదారులకు న్యాయం చేయాలి

### అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అనే దృష్టితో ప్రతీ దరఖాస్తుదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట సమయంలో స్పందించాలని సూచించారు. ప్రజలు అధికారులను నేరుగా కలిసే వేదిక ప్రజావాణి అని పేర్కొంటూ, ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగ జీవితానికి ఆశీర్వాదం అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా పోషణ పక్షం గోడ పత్రికల ఆవిష్కరణ




హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం గోడపత్రికలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోషణ పక్షం కార్యక్రమాలను ప్రతిపాదిత నేపథ్యాలను దృష్టిలో ఉంచుకొని అవగాహన కార్యక్రమాలను అన్ని స్థాయిలో నిర్వహించుకోవాలని అధికారులను సూచించారు. పోషణ్ అభియాన్ లో భాగంగా పోషణ పక్షం -2025 ఏప్రిల్ 8 నుండి 22 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 57వ డివిజన్ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే, మేయర్, కమీషనర్ పర్యటన



హనుమకొండ, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): హన్మకొండ 57 వ డివిజన్ సమ్మయ్య నగర్ లో మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో చేపట్టాల్సినఅభివృద్ధి పనులపై వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి మరియు మున్సిపల్ కమీషనర్ తానాజీ పరిశీలించారు. ఇందులో భాగంగా డివిజన్ లోని సమ్మయ్య నగర్ లో కావాల్సిన సిసి రోడ్లు, డ్రైన్స్, మహిళా కమ్యూనిటీ హాల్, 100 ఫీట్ రోడ్ సెంట్రల్ లైటింగ్, రిటర్నింగ్ వాల్ మరియు సమ్మయ్య నగర్ నుండి కూడా కాలని బ్రిడ్జి అభివృద్ధి పనుల గురించి మరియు పనులకు సంభందించిన ప్రణాళిక పనుల ప్రారంభం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్ యదవ్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, కూర వెంకట్, పల్లె రాహుల్ రెడ్డి, మున్సిపల్ అధికారులు మరియు కాలని ప్రజలు తదితర్రులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా రామయ్య పట్టాభిషేకం





## హాజరైన రాష్ట్ర గవర్నర్

## స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పణ

## భద్రాద్రిలో మిన్నంటిన రామనామ స్మరణలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): కళ్యాణ రాముడు రారాజుగా మారారు. తక్కువేమీ మనకు రాముడు ఒక్కడుండు వరకు అంటూ భక్తుల శ్రీరామ నామ స్మరణలు మిన్నంటాయి. అర్చకుల వేద మంత్రోచ్ఛారణతో మిథిలా ప్రాంగణం పులకించింది. దక్షిణ అయోధ్యపురి భద్రగిరి భక్తులతో అలరారింది. శ్రీరామ పట్టాభిషేకం వేడుక నేత్రపర్వంగా సాగింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ ఈ మహోత్సవ వేడుకలకు విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన వేడుకలైన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం తదితర మహోత్సవాలకు హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకంతో వెనుదిరిగింది.

**వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం :**

భద్రాచలం శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలోని మిథిలా ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేకం వేడుక భక్తులను అలరించింది. తొలుత రామాలయం భద్రుని మండపంలో అర్చక స్వాములు స్వామివారి పాదుకలకు అభిషేకం జరిపారు. రాజ లాంఛనాలతో పవిత్ర పావన గౌతమీ నదీ తీరం నుంచి తీర్థములు తీసుకొచ్చారు. భాజా భజంత్రీల సందడి, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటంతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఊరేగింపుగా మిథిలా ప్రాంగణానికి తీసుకొచ్చారు. శిల్పకళా శోభిత కళ్యాణ మండపంపై స్వామివారు ఆశీనులయ్యారు. అర్చక స్వాములు తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. స్వామివారికి పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణం ధరింప చేశారు. శ్రీరామ పట్టాభిషేక పారాయణం గావించారు. ఋగ్వేదము, యజుర్వేదం, సామవేదం, ఆదరణ వేదం, విష్ణు పురాణం, భగవత్ శాస్త్రం తదితర పారాయణములు గావించారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ చేశారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ గావించారు.11 శ్లోకాలను పట్టించి స్వామివారికి హారతి ఇచ్చారు. అర్చక స్వాములు భక్తులచే పలు స్తోత్రాలను పఠింపజేశారు. శ్రీరామ నామ స్మరణలతో మిథిలా ప్రాంగణం ప్రతిధ్వనించింది. పట్టాభిషేకం అనంతరం భక్తులపై అర్చక స్వాములు పుణ్య నదీ జలాలను చల్లారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మహోత్సవాన్ని ఆధ్యాంతం తిలకించారు. తొలుత రామాలయంలో గవర్నర్ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్, రామాలయం ఈవో రమాదేవి తదితరులు పట్టాభిషేకం వేడుకలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య వేడుకలైన శ్రీ సీతారాముల వారి కళ్యాణం, శ్రీ రామ పట్టాభిషేకానికి దేశ నలుమూలల నుంచి హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు. ఈ వేడుకల విజయవంతంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి కీలక భూమిక పోషించారు.







# కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయండి

**పోస్టర్ ఆవిష్కరించిన పిడిఎస్యు నాయకులు**




హనుమకొండ, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): కాకతీయ డిగ్రీ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు నాయకుల ఆధ్వర్యంలో ఉస్మానియా ధ్రువతార కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53 వ వర్ధంతి సందర్భంగా ఏప్రిల్ 10నుండి ఏప్రిల్ 14కు తేదీ వరకు నిర్వహించే సభలను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కాకతీయ డిగ్రీ కళాశాల నాయకులు ఆడవెల్లి అనిల్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాదానికి, మహిళలపై లైంగిక దాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి పోరాడిన విప్లవ, విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి అన్నారు. క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను లంపెన్ గుండాల దాడులను ఎదిరించాడు అన్నారు. సమసమాజ స్థాపనకు ఉద్యమిస్తున్న జార్జి రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు హత్య చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకై పోరాడాలని, అమరత్వాన్ని స్మరించుకుంటూ, జరుగు వర్ధంతి సభలను జయప్రదం చేయాలని ఆయన విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి పవన్ కాకతీయ డిగ్రీ కాలేజీ నాయకులు వి.రాజేష్, ఆర్యావర్ధన్, అజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరిధిలోని ఆయా మండలాలలో ఎంపిక చేసిన గ్రామాలలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, 2బీహెచ్ కే ఇళ్ల పురోగతి పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ఎంత వరకు వచ్చాయి, బేస్మెంట్ దశకు ఎన్ని వచ్చాయి, ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, తదితర వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూపన్లు అధికారులు అందజేయాలని అన్నారు. నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వారంలో మూడు రోజులు అధికారులు పర్యవేక్షించాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన వాటికి బిల్లుల చెల్లింపునకు పంపాలని అన్నారు. అదేవిధంగా లబ్ధిదారులుగా ఉన్న పురుషుల కుటుంబాలకు చెందిన వాటిలో రేషన్ కార్డులో ఉన్న మహిళ పేరును ఖరారు చేస్తూ జాబితా ను సమర్పించాలని అన్నారు. అదేవిధంగా యూడిఐడి కార్డులు, చేయూత పెన్షన్లపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా హౌసింగ్ అధికారి రవీందర్, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస రావు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు




**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): యాసంగి ధాన్యం కొనుగోలు కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి సహకార శాఖ ,ఐకెపి, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2024 -25 సంవత్సరానికి జిల్లాలో సుమారు 182 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష 90 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం, 30 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం మొత్తం 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 107 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ ఆధ్వర్యంలో, ఐకేపీ ఆధ్వర్యంలో 60 కొనుగోలు కేంద్రాలు, 2 మెప్మా కొనుగోలు కేంద్రాలు, ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో 13 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్య దేవి, డీసీఎస్ఓ కిష్టయ్య,, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ సంధ్యారాణి, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మారెటింగ్ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి నీరజ, మెప్మా డి ఎం సి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, హౌసింగ్ పిడి గణపతిలు ప్రజల నుండి పలు సమస్యలపై ఫిర్యాదులుహేస్వీకరించి సత్వరమే పరిష్కరించాలనిహెంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది. ప్రజావాణిలో వివిధ శాఖల వారీగా స్వీకరించిన దరఖాస్తులు 93 కాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యలపై 41 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబంధించిన 52 దరకాస్తులు స్వీకరించారు. ముఖ్యమంత్రి ప్రజా దర్బార్ నుండి జిల్లాకు వచ్చిన వినతులు సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, లేని పక్షంలో సంబంధిత దరకాస్తుదారునికి అర్థమయ్యేలా వివరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో వారం వారం నిర్వహించే ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని గ్రీవెన్స్ లాగిన్ లో ఎక్కువ మొత్తం పెండింగ్ లో ఉన్న శాఖ అధికారులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వేసవిలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాలు, పట్టణాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. వేసవి తాగునీటి సమస్యలు ఎక్కడా సమస్య రాకుండా అప్రమత్తంగా ఉంటూ, తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి ఏర్పడితే ప్రత్యామ్నాయంగా చర్యలు చేపట్టాలని, ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మంచి నీరు వృథా చేయొద్దని, ఈ విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వేసవి కాలంలో తీవ్రంగా ఎండ ప్రభావం ఉన్నందున ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఆదేశించారు. జిల్లాలో పొలాలకు సాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి సూచించారు. అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

**వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని**



హనుమకొండ, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): మానవతా దృక్పథంతో సంప్రదాయాన్ని అనుసరించి సేవ సహయోగ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ రోజు 61 వ డివిజన్ ఫాతిమా నగర్ వడ్డేపల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం దగ్గర వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ మహాత్మా గాంధీ స్మారక వైద్య శాల రక్తనిధి కేంద్రం వరంగల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర సమయంలో అవసరమైన వారికి రక్తానికి కొరత లేకుండా చూడాలని లక్ష్యంతో స్వచ్ఛందంగా రక్తాదానం చేయాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సేవ చేయాలనే ధ్యేయంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అన్నీ దానాల్లో కల్లా రక్తదానం మహత్తర పుణ్య కార్యం అని, రక్తదానం ప్రాణదానంతో సమానం అని అన్నారు. భారతదేశంలో ప్రతి రెండు సెకన్లలో ఒక వ్యక్తికి రక్తం అవసరం పడుతుంది. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్, తక్కలపల్లి సాగరిక రావు, మేజిషియాన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నాగరాజు, మండల సమ్మయ్య, నాయిని లక్ష్మా రెడ్డి, కూరాకుల భారతి, లహరి, అనుకోటి పున్నం , శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం**

**ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని కొత్తూర్ బ్రిడ్జి వద్ద చాపల మార్కెట్ వద్ద సుమారు 25 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కమీషనర్ తానాజీ స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ తో కలిసి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు.

**అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, కోడెపాక గణేష్, సురేష్ బాబు, ముప్పిడి శ్రవణ్, రాజేశ్వరి, అనిత, గుత్తికొండ సురేందర్, శ్రీకాంత్, స్వప్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 35 దరఖాస్తులు

**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**




ములుగు జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 35 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 12 గృహ నిర్మాణ శాఖకు 02, పెన్షన్ 03, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులతో వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే చర్యలు తీసుకునే విధంగా కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను విన్నవిస్తూ 106 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులతో పాటు పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ట్రాన్సజెండర్స్ కు ఉచిత బియ్యం ను పంపిణి చేసిన న్యాయమూర్తి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): ఈ సందర్భంగా ట్రాన్స జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉన్న సమస్యలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం తదనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కొత్తగూడెం ఉన్న ట్రాంజెండర్స్, సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్య%శీ% ను సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సమక్షంలో పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతినెల ట్రాన్స జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సెక్యూర్ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సెక్యూరిఎన్జీవో రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సీఎం ప్రజావాణి దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలి**



జనగామ జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద పలు సమస్యలపై అందించిన దరఖాస్తులను స్వీకరించారు. అందులో కొన్ని దరఖాస్తులు ఈ విధంగా ఉన్నాయి. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామం పరిధిలోని రామచంద్ర గూడెం లో 10 సంవత్సరాల క్రితం రైతులు 60 ఎకరాలలో నీలగిరి చెట్లు సాగు చేస్తున్నారు. తద్వారా పరిసరాల్లోని సన్న, చిన్నకారు రైతుల వ్యవసాయ భూములకు వేసుకున్న బోర్లలో నీరు ఇంకి పోతున్నదని, చెట్లు తొలగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేవరపల్లి మండలం కు చెందిన గోలి సోమిరెడ్డి వారసత్వ భూమి సర్వే నెంబర్లను సరిచేయాలని దరఖాస్తును అందించారు. లింగాల గణపురం మండలం నేలపోగుల రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 435/ 4 లోని 20 కుంటల భూమి, ఇల్లు ను తల్లి భూలక్ష్మి అక్క స్వరూప కు పట్టా చేసిందని, వారసత్వ హక్కుగా తనకు రావలసి ఉన్నదని తనకు న్యాయం చేయవలసిందిగా పసునూరి సమ్మయ్య విజ్ఞప్తి చేశారు. రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామానికి చెందిన వారాల వెంకట నారాయణ తండ్రి యాదగిరి సర్వేనెంబర్ 56/ బి/ 1 లో ఒక ఎకరం 22 కుంటల వారసత్వ భూమి 2000 సంవత్సరం నుండి ధరణి వచ్చేనాటికి పట్టా ఉందని, ధరణి పట్టా పుస్తకంలో అసైన్డ్ భూమి అని నమోదయినందున మార్పు చేయగలరని దరఖాస్తు అందించారు. లింగాల గణపురం మండలం సిరిపురం గ్రామానికి చెందిన బొడిగ లక్ష్మయ్య భూమి సర్వే నెంబర్ 230/ 82 లో హై టెన్షన్ లైను కొరకు సర్వే చేసి నిర్మాణం చేస్తున్నారని, పరిహారం కొరకు సంప్రదించగా భూమి పక్క రైతులదని పరిహారం అందకుండా అధికారులు జాప్యం చేస్తున్నందున పాస్ బుక్ పరిశీలించి తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన 43 దరఖాస్తులను ఆయా సంబంధిత శాఖలకు అందించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ డే లో ఆర్డిఓ గోపిరామ్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని హనుమంత నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**



జనగామ జిల్లా, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): సోమవారం రబి సీజన్ ను పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ప్రతి కేంద్రం పూర్తిస్థాయిలో పనిచేసే వరకు రెవెన్యూ వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై అధికారులు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వా లన్నారు. రిజిస్టర్ లో ఏర్పాటు చేయాలని కేంద్రాలకు కావలసిన సామాగ్రిని సమకూర్చాలన్నారు. సంబంధిత అధికారులు కేంద్రాల ఏర్పాటుకు నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గోపిరామ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హథిరాం అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్ వల్లే రాష్ట్రానికి స్వేచ్ఛ, స్వపరిపాలన

**ప్రజా సంక్షేమమే పరమావధిగా కెసిఆర్ పాలన**

**బిఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



వనపర్తి, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): కె.సి.ఆర్ నాయకత్వములో ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగనున్న బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం రోజు సన్నాహక సమావేశం జరిగింది. భారీగా తరలివచ్చిన కార్యకర్తలకు నిరంజన్ రెడ్డి దిశ, నిర్దేశం చేస్తూ రజతోత్సవ సభను విజయవంతం చేయుటకు గ్రామ గ్రామాన సమావేశాలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించి కార్యకర్తలను, ప్రజలను సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. 25 ఏండ్ల బి.ఆర్.ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని కోరుకున్నారు. తెలంగాణ ఆస్తి కె.సి.ఆర్ అని 14ఏండ్ల ఉద్యమ చరిత్ర,10ఏండ్ల అధికారంలో తెలంగాణ కె.సి.ఆర్ నాయకత్వములో సుభిక్షంగా మారిందని కొంతమది కుట్రలు కుతంత్రాల వల్ల అధికారం కోల్పోయిన ప్రజలలో అభిమానం తగ్గలేదని అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని కె.సి.ఆర్ విలువ బి.ఆర్.ఎస్ పార్టీ అవసరం ప్రజలకు తెలిసివచ్చింది అని అన్నారు. 20 రోజులలో నాయకులు మండల, గ్రామ సమావేశాలు పార్టీ పతాక ఆవిష్కరణ చేసి సభ విజయవంతం చేయుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎల్లపుడు ప్రజల మధ్యన ఉండి వారి సమస్యలలో పాలుపంచుకోవాలని అటువంటి నాయకులకే పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రజతోత్సవ సభ విజయవంతంతో పాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు రైతు బంధు రైతు రుణ మాఫీ రైతు భరోస,మహిళలకు



2500, తొలం బంగారం, నిరుద్యోగ భృతి, వంటి అంశాలు ప్రజలకు వివరించాలని అన్నారు. రజతోత్సవ సభ విజయవంతంతో రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు వస్తాయని సకల జనులు బి.ఆర్.ఎస్ వైపు చూస్తారని ఎస్.నిరంజన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, చంద్రశేఖర్ నాయక్, కురుమూర్తి యాదవ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, దిలీప్ రెడ్డి, వనం రాములు, ఘనపూర్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాళ్ళ కృష్ణయ్య, మాణిక్యం, పెద్దమందడి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేణు యాదవ్, వెంకటస్వామి, మాజీ ప్రజాప్రతినిధులు కె.రఘుపతి రెడ్డి( మాజీ జడ్పీటీసీ ), బోర్ల భీమయ్య, ఘనపూర్ మాజీ ఎంపీపీ. కృష్ణా నాయక్, లక్ష్మారెడ్డి, కర్రేస్వామి, రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్, ఉంగ్లం. తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, సమద్, స్టార్ రహీమ్, ఇమ్రాన్, హేమంత్ ముదిరాజ్, సూర్యవంశం గిరి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, సునీల్ వాల్మీకి మహిళా నాయకురాలు నందిమల్ల శారద, నాగమ్మ, జమ్ములమ్మ, సాయిలీలా, కవితా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయమే ప్రభుత్వ ధ్యేయం



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): సామాజిక న్యాయమే ప్రభుత్వ ధ్యేయమని, అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం సామాజిక న్యాయం, సాధికారత పై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డా.వీరేంద్ర కుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్‌లో నిర్వహించిన చింతన్ శివిర్ కార్యక్రమంలో సీతక్క ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం చేస్తున్న కృషిని వివరించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాల్లో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడమే సామాజిక న్యాయమన్నారు. ఆ దిశలో రెండు కీలక బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసిందని తెలిపారు. బీసీ వర్గాలకు జనాభా ప్రాతిపదికన విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లను 42 శాతం వరకు పెంచడంతో పాటు, 30 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినట్లు వెల్లడించారు.సామాజిక న్యాయ సాధన దిశలోనే ప్రజా ప్రభుత్వం ప్రతి పైసా ఖర్చు చేస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో వయవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషి, అమలవుతున్న పథకాలను వివరించారు. ఆయా వర్గాల సంక్షేమం కోసం కేంద్ర సహకారాన్ని అభ్యర్థించారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో బతికేలా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. రూ. 300 కోట్లతో రాజీవ్ యువ వికాసం ద్వారా 25 వేల మందికి స్వయం ఉపాధి కల్పిస్తామన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకంతోపాటు ప్రతి రంగంలో దివ్యాంగులకు జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. 32.69 లక్షల మంది వయోవృద్ధులకు నెలవారి పెన్షన్ కోసం గతేడాది రూ.3056.94 కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం ప్రతి జిల్లాలో మైత్రి క్లినిక్‌ల ఏర్పాటుతోపాటు 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్‌గా నియమించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల సాధికార శాఖ జాయింట్ డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు.

# గ్రీన్ పవర్, రింగ్ రోడ్డు, మూసీ పునరుజ్జీవం, విద్య ప్రాధాన్యం



హైదరాబాద్, ఏప్రిల్ 07 (తీన్మార్ న్యూస్): గ్రీన్ పవర్, రీజనల్ రింగ్ రోడ్డు, మూసీ పునరుజ్జీవం, విద్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య రంగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సచివాలయంలో సింగపూర్ కాన్సుల్ జనరల్ ప్రతినిధి బృందంతో ఆయన సమావేశం అయ్యారు. కొత్త గ్రీన్ పవర్ పాలసీలో భాగంగా సోలార్, హైడ్రో, పంపుడ్ స్టోరేజీ విభాగాలపై దృష్టి పెట్టినట్టు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్టు సింగపూర్ ప్రతినిధి బృందానికి వివరించారు. మొదటి దశలో 6,00 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేశామని, ప్రతి పాఠశాలను 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నాము ఇది రాష్ట్ర ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఒక నగర రాజ్యం, అత్యధికంగా పట్టణాలు ఉన్నాయని పట్టణ అభివృద్ధి పైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సింగపూర్ కాన్సల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ మాట్లాడుతూ తెలంగాణతో ఆర్థిక సంబంధాలు బలోపేతం చేసుకునేందుకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని, డిప్యూటీ సీఎం సహకారం, సందేశం కావాలంటూ పాంగ్ కోరారు. గ్రీన్ ఎనర్జీ , రీజినల్ రింగ్ రోడ్డు, మూసీ పునరుజ్జీవం, విద్య తమ ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలని ఈ రంగాల్లో సింగపూర్ సంస్థలతో కలిసి పని చేసే అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సమావేశంలో సింగపూర్ పొలిటికల్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్, సింగపూర్ హై కమిషన్ ప్రథమ ఆర్థిక సెక్రటరీ, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో ముగియనున్న రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు

**ఈ నెల 14 వరకు అప్లై చేసుకునేందుకు అవకాశం**

**రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల చేరుకున్న దరఖాస్తుల సంఖ్య**

**ఈ నెల 14 వరకు 20 లక్షల అప్లికేషన్లు వస్తాయని అంచనా**

తెలంగాణ బ్యూరో 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ప్రవేశపెట్టిన పథకం రాజీవ్ యువ వికాసం. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ వర్గాల వారికి ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ పథకం ద్వారా యువత సొంతంగా వ్యాపారాలు ప్రారంభించడానికి ప్రభుత్వం రాయితీలు, బ్యాంకు రుణాల ద్వారా సహాయం చేస్తుంది. ఈ స్కీమ్‌కు మంచి స్పందన వస్తోంది. వాస్తవానికి ఈనెల 4తో గడువు ముగియాల్సి ఉంది. కానీ 14 వరకు అప్లై చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు. మరో వారం రోజుల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**9 లక్షల అప్లికేషన్లు**

ఆదివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖలకు కలిపి మొత్తం 9 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈనెల 14 వరకు మొత్తం 20 లక్షల అప్లికేషన్లు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పథకానికి అప్లై చేసేందుకు మీ సేవ కేంద్రాలు, ఇంటర్ నెట్ సెంటర్లకు లబ్ధిదారులు పోటెత్తుతున్నారు. కొత్త క్యాస్ట్, ఇన్ కమ్ సర్టిఫికెట్ కోసం భారీగా దరఖాస్తు చేస్తుకుంటున్నారు.

**కొత్తగా అవసరం లేదు**

అయితే.. క్యాస్ట్, ఇన్ కమ్‌కు కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని.. 2016 తరువాత తీసుకున్న వాటిని



అంగీకరిస్తున్నామని అధికారులు స్పష్టం చేశారు. రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉంటే సరిపోతుందని, ఇన్‌కమ్ అవసరం లేదని చెబుతున్నారు. ఈ స్కీమ్ గురించి సమాచారం, అర్హత, ఇతర సమగ్ర వివరాల కోసం.. మండల, మున్సిపాలిటీల్లో ఉన్న ప్రజాపాలన సేవా కేంద్రాల్లో హెల్ప్ లైన్ సెంటర్లు ఏర్పాటు చేశారు.

**కలెక్టర్ల ఆమోదం తర్వాత**

ఈ అప్లికేషన్లను మే 31 వరకు మండల, జిల్లా స్థాయిలో స్క్రీనింగ్ చేస్తారు. లబ్ధిదారులను మండల కేంద్రాల్లో ఎంపిక చేసి.. జిల్లా కలెక్టర్ల ఆమోదానికి పంపనున్నారు. జిల్లా కలెక్టర్లు ఆమోదించిన తరువాత.. జూన్ 2న ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుంది. ఈ పథకం కోసం అప్లై చేసుకుంటున్న లబ్ధిదారులు.. అప్లికేషన్‌లోలో తమ బ్యాంక్ అకౌంట్ నంబర్, బ్రాంచ్ వివరాలు కచ్చితంగా నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ స్కీమ్‌కు బ్యాంకు అధికారులు కన్సెంట్ లెటర్ (లోన్ ఇచ్చేందుకు ఏ అభ్యంతరం లేదంటూ ఇచ్చే ఎన్వోసీ లాంటిది) ఇస్తేనే అర్హులుగా పరిగణిస్తారు.

**ఈ లింక్ ద్వారా**

అధికారిక వెబ్‌సైట్ https://tgobmms.cgg.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఫారమ్‌లను సమర్పించవచ్చు. మున్సిపాలిటీల్లో అయితే.. కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలి. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువును ఏప్రిల్ 14, 2025 వరకు పొడిగించారు.



# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

**కొహెడలో 199.12 ఎకరాల్లో నిర్మించడానికి ప్రతిపాదనలు**

**హైదరాబాద్, ఏప్రిల్7 :** తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్‌ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం దిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై–స్పీడ్ ప్యాసింజర్ లిఫ్ట్‌లు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ.350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ.1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు.

# టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న మహిళా సంఘాలు



## వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం అవగాహన

**హైదరాబాద్, ఏప్రిల్ 7:** మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వ్యవసాయ సాగు విస్తరణలో పంట తెగుళ్లను నిర్మూలించే పద్ధతిలో మహిళా విభాగం ముందుకెళ్తుంది. డ్రోన్ల సహాయంతో పిచికారి చేస్తూ సేద్యానికి మహిళా మణులు వెన్నుదన్నుగా నిలిచే సమయం రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకం.. నమో డ్రోన్ దీదీ. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిగా సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో అమలు కావడంతో విద్యావంతులైన డ్వాక్రా గ్రూప్ మహిళలు డ్రోన్లతో పిచికారి చేసే శిక్షణ పొందుతూ సబ్సిడీల రూపంలో జీవన ఉపాధి పొందుతున్నారు. రైతులకు డ్వాక్రా మహిళలు అండగా నిలవనున్నారు. వ్యవసాయ పనుల్లో వారికి సాయంగా నిలిచి డ్రోన్ల సాయంతో పురుగు మందులు, ఎరువులు పిచికారి చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నమో డ్రోన్ దీదీ పథకంలో భాగంగా డ్వాక్రా మహిళలను వ్యవసాయ రంగంలో కూడా తీసుకొచ్చి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో ఈ పథకాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ పథకంతో విద్యావంతులైన మహిళలకు సబ్సిడీపై డ్రోన్లు అందించనున్నారు. వీటి నిర్వహణపై తొమ్మిది రోజులపాటు శిక్షణ ఇచ్చి వ్యవసాయ పనులు చేయిస్తారు. తొలి విడతగా జిల్లాలో ప్రతి మండలంలోని మూడు డ్వాక్రా గ్రూప్‌లలోని విద్యావంతుల్ని ఎంపిక చేస్తారు. వ్యవసాయ దిగుబడి వ్యయాన్ని తగ్గించడం, కూలీల సమస్యల అధిగమించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మహిళలకు మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలన్న లక్ష్యంతో మహిళలకు ఈ బాధ్యతల్ని అప్పగిస్తున్నారు. దానికి అనుగుణంగా అధికారులు విద్యావంతులైన మహిళల్ని ఎంపిక చేసిన వారందరికీ శిక్షణ అందిస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఉత్పత్తి వ్యయం పెరగడంతో రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఎక్కువ ఖర్చు కూలీలు, ఎరువులు, మందులకే సరిపోతుంది. వీటితో పాటు కొన్ని సమయాల్లో పొలాల్లో మందులు పిచికారి చేసేందుకు కూలీలు సైతం చిక్కడం లేదని రైతులే పిచికారి చేసుకుని అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇటీవల వ్యవసాయ రంగంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం డ్రోన్లను తయారు చేసి వాటిని రైతులకు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని భావించింది. దానికి అనుగుణంగా నమో డ్రోన్ దీదీ పథకాన్ని ప్రవేశ పెట్టిన కూటమి ప్రభుత్వం బయట వ్యక్తులకు కాకుండా మహిళల్ని వ్యవసాయ రంగానికి తీసుకొచ్చి వారికి జీవనోపాధి అవకాశాలు పెంచాలని భావించి ఈ బాధ్యతల్ని డ్వాక్రా మహిళలకు అప్పగిస్తే సమర్ధవంతంగా నిర్వహిస్తారని ప్రభుత్వం ఆలోచించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇక మహిళలకు అందించే డ్రోన్ల ఖరీదు రూ.10లక్షలు విలువ చేస్తుంది.. వీటిలో మహిళలు కేవలం 20శాతం చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 80శాతం ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందని అంటే రూ. పది లక్షల్లో మహిళలు రెండు లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన రూ.8లక్షలు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని దాన్ని తిరిగి చెల్లించనవసరం లేదు అన్నారు. ఇక వీటిని ఎలా ఆపరేట్ చేయాలన్న దానిపై మహిళలకు ఆందోల్ జోగిపేట పట్టణంలోని మహిళా సమైక్యా భవనంలో 9 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వీరికి డ్రోన్లు ఏ విధంగా అమర్చాలి వాటిలో వచ్చే చిన్న చిన్న సాంకేతిక సమస్యలపై అవగాహన కల్పిస్తారు. ఇక రసాయనాలు, పురుగు మందుల్ని ఏ విధంగా కలిసి డ్రోన్లకు అమర్చాలి, వాటిని రిమోట్ కంట్రోల్ ద్వారా ఏ విధంగా ఆపరేట్‌పై తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారు.

# విఫల విపక్షంగా కాంగ్రెస్ పార్టీ

**ప్రధాన సమస్యలపై కానరాని చిత్తశుద్ధి.. పార్లమెంటులో నిలదీయలేకపోతున్న వైనం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 7 :** ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఎంతసేపు రాజ్యాంగ ప్రతిని పట్టుకుని రాహుల్ మాట్లాడడం తప్ప ప్రధాన సమస్యలపై నిర్మాణాత్మక చర్యలకు పూనుకోవడం లేదు. అలాగే వక్ఫ్ చట్టం లోని మంచి చెడులపై మాట్లాడలేకపోయారు. అందుకే ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా... ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించారు. అందుకే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ప్రధాన సమస్యలను పార్లమెంటులో చర్చించడంలో కాంగ్రెస్ విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహించలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీకిచెక్ పెట్టకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన



పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీకి బలం తక్కువున్నా ఏమీ చేయలేక పోతున్నారు. ప్రతిపక్షాల అనైక్యత అవినీతి కారణంగా మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించ వచ్చు. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుం టున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

**పేరుకే మల్లికార్జున ఖర్గే నాయకత్వం**

**వ్యవహారాలన్నీ రాహుల్ కనుసన్నల్లోనే**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 7 :** కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా.. పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. దళితనేత మల్లికార్జు ఖర్గే కేవలం పేరుకే అధ్యక్షుడు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేరు. రాహుల్ కోటరఈ చెప్పినట్లుగా నడుచుకోవాల్సిందే. దీనికితోడు వయసు మీదపడడంతో పెద్దగా ఉత్సాహంగా కనిపించడం లేదు. అందుకే రాహుల్ స్థానంలో రాగలిగిన బలమైన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నా చెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగయితే ప్రాంతీయ పార్టీలను తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోడీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్ధతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ బలపడడం కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచన రాహుల్ ఉన్నట్లుగా కనిపించడం లేదు. గ్రూపులను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

## సన్‌రైజర్స్ ఐపీఎల్ 2025

# ట్రోఫీ చేజారినట్టే!

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ పాత్ర దయనీయంగా మారింది. ఏ చిన్న జట్టు అయినా కూడా సన్‌రైజర్స్ పై సులువుగా గెలిచేయొచ్చు అనేలా రీతిలో ఆరెంజ్ ఆర్మీ చెడ్డ పేరు తెచ్చుకుంటోంది. ఐదో మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడిపోయి నాలుగో ఓటమిని ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో తన చివరి స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఉప్పల్ స్టేడియంలో జరిగిన అతి తక్కువ సాధారణ స్కోర్‌ను కాపాడుకోలేక గుజరాత్‌కు మ్యాచ్‌ను అప్పగించింది. 7 వికెట్ల తేడాతో అత్యంత సులువుగా గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌ను వశం చేసుకుంది. 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేయగా.. గుజరాత్ టైటాన్స్ 3 వికెట్ల నష్టానికి 16.4 ఓవర్లలో లక్ష్యం చేధించింది.టాస్ ఓడిపోయి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ తన సొంతగడ్డపై భారీ స్కోర్ చేయలేక పోవడం గమనార్హం. గతంలో అత్యంత భారీ స్కోర్లు నమోదు చేసిన స్టేడియంలోనే 152 పరుగులు నమోదు చేసింది. అది 8 వికెట్లు కోల్పోయి చేయడం ఇదే తొలి సారి కావొచ్చు. ఈసారి టాపార్డర్లు చేతులెత్తేయ కుండా అతి తక్కువ పరుగులు సాధించారు. నితీశ్ కుమార్ రెడ్డి చేసిన 31 పరుగులు అత్యధిక స్కోర్ కావడం విశేషం. అభిషేక్ శర్మ (18), ట్రావిస్ హెడ్ (8), ఇషాన్ కిషన్ (17), హెన్రిచ్ క్లాసెన్ (27), అనికేత్ వర్మ (18), పాట్ కమిన్స్ (22బి), షమీ (6) ఇలా పరుగులు చేశారు. గుజరాత్ బౌలింగ్ అద్భుతంగా వేసింది. మరోసారి మహ్మద్ సిరాజ్ బంతితో దుమ్మురేపాడు. నాలుగు వికెట్లు తీసి సన్‌రైజర్స్ బ్యాటర్లను వెంటవెంటనే మైదానం నుంచి సిరాజ్ మియా పంపించి వేశాడు. ప్రసిధ్ కృష్ణ, సాయి కిశోర్ తలా రెండు వికెట్లు తీశారు.సన్‌రైజర్స్ విధించిన తక్కువ లక్ష్యాన్ని గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు సునాయాసంగా చేధించారు. 16.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి



153 పరుగులు చేసి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నారు. జోస్ బట్లర్ డకౌట్ కాగా.. సాయి సుదర్శన్ ఐదు పరుగులకే పరిమితమైన వేళ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెచ్చిపోయి ఆడాడు. 43 బంతుల్లో 61 పరుగులు చేసి మరోసారి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మొత్తం 9 ఫోర్లు బాదాడు. గిల్‌కు జత కట్టిన వాషింగ్టన్ సుందర్ అద్భుత ప్రదర్శన చేసి అర్ధ శతకానికి ఒక్క పరుగు దూరంలో నిలిచాడు. రూథర్ ఫోర్డ్ (35) పరుగులతో రాణించడంతో టైటాన్స్ విజయం సాధించింది. బ్యాటర్లు చేసిన తక్కువ స్కోర్‌ను సన్‌రైజర్స్ బౌలర్లు కాపాడలేకపోగా.. మ్యాచ్‌ను ముందే అప్పగించేశారు. సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ 2 వికెట్లతో పర్వాలేదనిపించగా.. పాట్ కమిన్స్ ఒక వికెట్ తీశారు. మిగతా బౌలర్లు వేశామంటే వేశామన్నట్టు వారి ప్రదర్శన ఉంది. బ్యాటర్లు.. బౌలర్లు విఫలమవడంతో నాలుగో మ్యాచ్‌ను కూడా ఇచ్చేసుకుని పాయింట్ల పట్టికలో చివరి స్థానాన్ని సన్‌రైజర్స్ సభ్యులు పదిలం చేసుకున్నారు.తొలి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడినా జట్టు ఇది అని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై సందేహాలు వస్తున్నాయి. తొలి మ్యాచ్‌లో భారీ స్కోర్ చేయడమే కాకుండా ఆ మ్యాచ్‌ను గెలవడంతో ఈసారి కూడా మళ్లీ ఆరెంజ్ ఆర్మీ ఫైనల్ దాకా వెళ్తుందని అందరూ ఊహించారు. ప్రత్యర్థి జట్లు కూడా బెంబేలెత్తిపోయాయి. అనంతరం ఏం జరిగిందో ఏమిటో తెలియదు కానీ అనంతరం జరిగిన ప్రతి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఓడిపోతుంది. జట్టుతో సంబంధం లేకుండా ఆడిన ప్రతి మ్యాచ్ ఓడిపోవడం సన్‌రైజర్స్ అభిమానులకే కాదు ప్రతి క్రికెట్ అభిమానికి విస్తుగొలుపుతోంది. బ్యాటింగ్, బౌలింగ్‌తోపాటు అన్నింట్లో సమష్టి వైఫల్యంతో వరుస మ్యాచ్‌లు కోల్పోతోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ సెమీస్‌కు వెళ్లే అవకాశాలు దాదాపుగా కష్టంగా కనిపిస్తోంది. రానున్న మ్యాచ్‌ల్లో దాదాపుగా అన్ని గెలిస్తే తప్ప అవకాశం లేదు. మరి తదుపరి మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎలాంటి ప్రదర్శన చేస్తుందో వేచి చూడాలి.



నోట్‌బుక్ సంబరాలపై

# కాంట్రవర్సీ!

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ రాఠి ఈ ఐపీఎల్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడగా, అందులో రెండుసార్లు జరిమానాకు గురయ్యాడు. వరుసగా పంజాబ్, ముంబయితో మ్యాచ్?ల్లో అతడు వికెట్ తీసిన తర్వాత నోట్?బుక్ సంబరాలు చేసుకోవడం కాంట్రవర్సీ అయ్యింది. అతడు ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్? ఉల్లంఘించాడని భావించిన అడ్వైజరీ కమిటీ తొలిసారి 25శాతం, రెండోసారి 50శాతం మ్యాచ్? ఫీజులో కోత విధించింది. అయితే ఇలా సంబరాలు చేసుకోవడంపై దిగ్వేశ్ స్పందిస్తూ ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మంగళవారం లఖ్‌నవూ తలపడనుంది. ఈక్రమంలో రిషభ్ పంత్, సునీల్ నరైన్, నికోలస్ పూరన్‌తో కలిసి రాఠి సంభాషణ వీడియోను కేకేఆర్ షేర్ చేసింది. ఇందులో దిగ్వేశ్ రాఠి తన సంబరాలపై వచ్చిన ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు. బౌలింగ్‌లో తన మార్గదర్శి సునీల్ నరైన్ అని ఇప్పటికే దిగ్వేశ్ రాఠి వెల్లడించింది. సునీల్ నరైన్‌కు దిగ్వేశ్ రాఠిని నికోలస్ పూరన్ పరిచయం చేశాడు. అనంతరం పూరన్ మాట్లాడుతూ 'ఇప్పుడు నాకొక విషయం చెప్పాలి. అతడు (నరైన్) సంబరాలు చేసుకోడు. మరి నువ్వు ఎందుకు చేసుకుంటున్నావు?' అని అడిగాడు. దానికి స్పందిస్తూ 'నేను దిల్లీ నుంచి వచ్చాను' అని రాఠి సమాధానం ఇచ్చాడు. ఇక విరాట్ కోహ్లీ కూడా దిల్లీకి చెందిన క్రికెటరే. గతంలో విండీస్‌పై కోహ్లీ కూడా ఇలా 'సంతకం' సంబరాలు చేసుకున్నాడు. ఇప్పుడు కోహ్లీ బాటలోనే తాను అన్నట్లుగా రాఠి సమాధానం ఇవ్వడం విశేషం. ఈ రిప్లయ్‌కు ముగ్గురూ నవ్వులు చిందించారు. అనంతరం పంత్ మాట్లాడుతూ 'రాఠి టికెట్ కలెక్టర్. నరైన్ వికెట్ కలెక్టర్. కాబట్టి, దిగ్వేశ్ చెక్కులు రాస్తూ ఉంటాడు' అని వ్యాఖ్యానించాడు. ఈ వీడియోను షేర్ చేసిన కేకేఆర్ 'చివరికి నీ ఐడల్ క్రికెటర్‌ను కలిశావు' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇక గతేడాది జరిగిన మెగావేలంలో దిగ్వేశ్? రాఠిను లఖ్?నవూ రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది.



## ఇషాంత్ శర్మకు

# భారీ జరిమానా!

గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మకు షాక్ తగిలింది. క్రీడా పరికరాలను అవమానించినందుకు గానూ ఇషాంత్?కు మ్యాచ్ ఫీజులో 25శాతం జరిమానా విధించింది ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ. అలాగే ఓ డీమెరిట్ పాయింట్?ను కేటాయించింది. ఆదివారం సన్?రైజర్స్ హైదరాబాద్?తో జరిగిన మ్యాచ్?లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఇషాంత్ శర్మ ఉల్లంఘించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. "ఇషాంత్ శర్మ ఐపీఎల్?లోని ఆర్టికల్ 2.2 ప్రకారం లెవల్ 1 తప్పును అంగీకరించాడు. లెవల్ 1 ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకుగానూ మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడు" అని బీసీసీఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.కాగా, ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం మ్యాచ్ సమయంలో క్రికెట్ పరికరాలు లేదా దుస్తులు, గ్రౌండ్ పరికరాలు దుర్వినియోగం చేసినవారికి జరిమానా విధిస్తారు. సాధారణ క్రికెట్ చర్యలకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా వికెట్లను కొట్టడం, తన్నడం, యాడ్ బోర్డులు, బౌండరీ కంచెలు, డ్రెస్సింగ్ రూమ్ తలుపులు, అద్దాలు, కిటికీలు, ఇతర ఫిక్చర్లులకు నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఈ విధమైన చర్యలు తీసుకుంటారు.కాగా, ఇషాంత్ శర్మను గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ మెగావేలంలో రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే హైదరాబాద్?తో జరిగిన మ్యాచ్?లో ఇషాంత్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. నాలుగు ఓవర్లలో 53 పరుగులు ఇచ్చేశాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.కాగా, ఐపీఎల్?లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్?లో సన్?రైజర్స్ హైదరాబాద్?ను గుజరాత్ టైటాన్స్ చిత్తు చేసింది. ఎస్ఆర్ హైచ్? నిర్దేశించిన 153 పరుగులు లక్ష్యాన్ని 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. గిల్ (61బీ 43 బంతుల్లో 9 ఫోర్లు) అర్ధశతకంతో అదరగొట్టాడు. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన వాషింగ్టన్ సుందర్ (49బీ 29 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) రాణించాడు. రూథర్ ఫోర్డ్ (35బీ 16 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. హైదరాబాద్ బౌలర్లలో షమీ 2, కమిన్స్ ఒక వికెట్ పడగొట్టారు.

# విరాట్ కోహ్లీ, రజత్ పటీదార్ ఊచకోత.!

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) బ్యాటర్ల జోరు కొనసాగుతోంది. వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఆర్‌సీబీ 222 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 221 పరుగుల భారీ స్కోర్ చేసింది. విరాట్ కోహ్లీ(42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 67), రజత్ పటీదార్(32 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 64) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు.దేవదత్ పడిక్కల్(22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 37), జితేశ్ శర్మ(18 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 40 నాటౌట్) దూకుడుగా ఆడారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో హార్దిక్ పాండ్యా(2/45),ట్రెంట్ బౌల్ట్ రెండేసి వికెట్లు తీయగా.. విఘ్నేష్ పుతుర్‌కు ఓ వికెట్ దక్కింది. జస్‌ప్రీత్ బుమ్రా(0/29) పొదుపైన బౌలింగ్‌తో ఆర్‌సీబీ భారీ స్కోర్‌ను అడ్డుకున్నాడు.



# 2023లోనే రిటైర్ అవ్వాల్సింది

**ధోనీ గురించి మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కీలక వ్యాఖ్యలు**

ఐపీఎల్ 2025 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్ గురించి పెద్ద చర్చే జరుగుతోంది. మిస్టర్ కూల్?కు ఇదే ఆఖరి ఐపీఎల్ ఎడిషన్ అని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో ధోనీ క్రికెట్? రిటైర్మెంట్ అంశంపై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశాడు. 2023లో చెన్నై ఐపీఎల్ టైటిల్ గెలిచినప్పుడే ధోనీ రిటైర్మెంట్ ప్రకటిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ధోనీ వేగంగా పరుగులు చేయడంలో



విఫలమవుతున్నాడు. ఈ నేపథ్యంలో మనోజ్ వ్యాఖ్యలు చేశాడు. 'నేను కొంచెం కఠినంగా మాట్లాడితే క్షమించండి.చెన్నై 2023 ఐపీఎల్ టైటిల్ నెగ్గినప్పుడే రిటైర్ అయ్యి ఉండాల్సింది. క్రికెట్?కు వీడ్కోలు చెప్పడానికి అదే మంచి సమయం. ఎన్నో ఏళ్లుగా ధోనీపై అభిమానులు పెంచుకున్న నమ్మకం, గౌరవం కూడా తగ్గిపోయాయి. చెన్నై అభిమానులు ఎలా స్పందిస్తున్నారో చూడండి. రోడ్లపైకి వచ్చి ధోనీ గురించి ఇంటర్వ్యూలు ఇస్తున్నారు' అని తివారీ వ్యాఖ్యానించాడు.అయితే శనివారం దిల్లీతో జరిగిన మ్యాచ్?కు ఎన్నడూ లేని విధంగా ధోనీ తల్లిదండ్రులు సైతం హాజరయ్యారు. దీంతో ధోనీ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరిగింది. దీనిపై తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ధోనీ తన రిటైర్మెంట్ వార్తలను ఖండించాడు. సీజన్ పూర్తయ్యేవరకు ఐపీఎల్‌కు వీడ్కోలు పలికే ఆలోచన లేదని పేర్కొన్నాడు.'ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేను ఇంకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి ఆలోచిస్తా. ప్రస్తుతం నాకు 43ఏళ్లు. జులైలో నా ఏజ్ 44ఏళ్లు వస్తాయి. ఇంకా ఆడాలా? వద్దా అని నిర్ణయించుకోవడానికి నాకు 10 నెలల టైమ్ ఉంది. నా రిటైర్మెంట్ ఎప్పుడు అని నిర్ణయించేది నేను కాదు, నా శరీరం. సీజన్ ప్రారంభానికి ముందు శరీరం సహకరిస్తుందనిపిస్తే ఆడతా. 'ఇక చాలు' అని అనిపించేంతవరకు కొనసాగుతాను' అని ధోనీ క్లారిటీ ఇచ్చేశాడు. కాగా, ఈ సీజన్?లో చెన్నై నాలుగింట్లో మూడు మ్యాచ్?ల్లో ఓడింది. తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఏప్రిల్ 8న చండీగఢ్ వేదికగా జరగనుంది.

# థర్డ్ అంపైర్ పై నెటిజన్ల ఫైర్..

సన్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఒక క్యాచ్ పై కాంట్రోవర్సీ నెలకొంది. గుజరాత్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్ ఇచ్చిన క్యాచ్ ను అనికేత్ వర్మ అందుకోవడంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. వాషింగ్టన్ ఔట్ కాదని, బంతి నేలను తాకిందని నెటిజన్లు ఆక్షేపిస్తున్నారు. థర్డ్ అంపైర్ ఓవర్ స్మార్ట్ కారణంగా వాషీ.. మెయిడిన్ ఐపీఎల్ ఫిఫ్టీ చేసే అవకాశం కోల్పోయాడని సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఉప్పల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో సన్ రైజర్స్ పై 7 వికెట్లతో గుజరాత్ ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 152 పరుగులు చేసింది. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (34 బంతుల్లో 31, 3 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (4/17) ఐపీఎల్ కెరీర్ బెస్ట్ ఫిగర్స్ తో సత్తా చాటాడు. అనంతరం ఛేదనలో గుజరాత్ 16.4 ఓవర్లలో 3 వికెట్లకు 153 పరుగులు చేసింది. శుభమాన్ గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్ (43 బంతుల్లో 61 నాటౌట్, 9 ఫోర్లు)తో ఆకట్టుకున్నాడు. కీలకదశలో ఆకట్టుకునే ఇన్నింగ్స్ ను ఆడాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (2/28)తో సత్తా చాటాడు. ఇక ఈ మ్యాచ్ లో 14వ ఓవర్లో కాంట్రవర్సీ క్యాచ్ ను అనికతే అందుకున్నాడు. ఈ మ్యాచ్ లో నాలుగో నెంబర్లో బ్యాటింగ్ కు దిగిన వాషింగ్టన్ అద్భుతంగా ఆడాడు. పరుగులు చేయడానికి ఇబ్బంది పడిన ఈ పిచ్ పై ధనాధన్ ఆటతీరుతో వాషి రెచ్చిపోయాడు. తను ఆడిన ఇన్నింగ్స్ తోనే టైటాన్స్ విజయం సాధించించి అనడంలో ఎలాంటి సందేహం లేదు. గిల్ హాఫ్ సెంచరీ బాదినా, గెలుపుకు బాట వేసిన క్రెడిట్ మాత్రం వాషికే దక్కుతుంది. ఇక మ్యాచ్ 14వ ఓవర్ వేసిన షమీ.. బ్యాక్ ఆఫ్ లెంగ్త్ బంతిని వేయగా, వాషి దాన్ని స్వీపర్ కవర్ వైపు ఆడాడు. అక్కడే పొంచి ఉన్న అనికేత్ ముందుకు అద్భుతంగా డైవ్ చేస్తూ క్యాచ్ అందుకున్నాడు. అయితే దీనిపై అనుమానంతో అంపైర్లు థర్డ్ అంపైర్ ను సంప్రదించారు. పలుమార్లు రీప్లేలు చూసిన అంపైర్.. బంతి నేలను తాకలేదని, క్యాచ్ అందుకునేటప్పుడు బంతి కింద చేతివేళ్లు ఉన్నాయని తీర్మాణించి క్యాచౌట్ గా ప్రకటించాడు. సరైన ఎవిడెన్స్ లేకుండానే వాషిని థర్డ్ అంపైర్ నితిన్ మీనన్ ఔట్ గా ప్రకటించాడని నెటిజన్లు ఫైరవుతున్నారు. టీవీల్లో రీప్లేలో బంతి నేలకు తాకినట్లు కొన్నియాంగిళ్లలో కనిపించిందని, బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద బ్యాటర్ ను నాటౌట్ గా ప్రకటిస్తే బాగుండేదని చురకలు అంటించారు. థర్డ్ అంపైర్ అసమర్థత కారణంగా వాషి. ఐపీఎల్లో తన తొలి ఫిఫ్టీని చేసుకునే అవకాశాన్ని కోల్పోయాడని దుయ్యబట్టారు. తాజా ఫలితంలో మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో గుజరాత్ రెండో స్థానంలో నిలవగా, సన్ రైజర్స్ పదో స్తానానికి మరింత లోతుగా దిగజారింది.

## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో 13 వేల పరుగుల మైలురాయి అందుకున్న తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో వాంఖడే వేదికగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌కు ముందు 13 వేల పరుగుల క్లబ్‌లో చేరేందుకు విరాట్ కోహ్లీ 17 పరుగుల దూరంలో నిలిచాడు. ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ వేసిన మూడో ఓవర్‌లో చివరి రెండు బంతులను కోహ్లీ బౌండరీలు బాది 13వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న ఐదో బ్యాటర్‌గా నిలిచాడు. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన రెండో బ్యాటర్‌గా రికార్డ్ సాధించాడు. విరాట్ కోహ్లీ కంటే ముందు క్రిస్ గేల్ 381 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా.. విరాట్ కోహ్లీ 386వ ఇన్నింగ్స్‌లో ఈ రికార్డ్ అందుకున్నాడు. టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో క్రిస్ గేల్(14562) అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. అలెక్స్ హేల్స్ (13610), షోయబ్ మాలిక్ (13557), కీరన్ పోలార్డ్(13537), విరాట్ కోహ్లీ కంటే ముందున్నారు.

# త్వరలోనే అఖిల్ పెళ్లి డేట్ అనౌన్స్‌మెంట్..?




అక్కినేని మూడో తరం వారసుడు అఖిల్ సినిమాల సంగతేమో కాని పెళ్లి వార్తలతో వార్తలలో వస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం జైనబ్ రవ్జీతో నిశ్చితార్థం జరుపుకున్నారు. అయితే పెళ్లి ఎప్పుడు జరుగుతుందా అని అందరు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుండగా, దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వడం లేదు. వీలైనంత తొందరలనే ఈ జంట పెళ్లి పీటలు ఎక్కనున్నట్టు తెలుస్తుంది. అయితే రీసెంట్‌గా అఖిల్, జైనాబ్ ఇద్దరూ జంటగా హైదరాబాద్ విమానాశ్రయంలో కనిపించారు. ఎయిర్ పోర్టులో ఒకరి చేయి ఒకరు పట్టుకుని నడుచుకుంటూ వెళుతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. వీరిని ఇలా చూసిన నెటిజన్స్ పెళ్లి కళ వచ్చేసింది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఈ జంట చాలా చూడముచ్చటగా ఉందని, పెళ్లి పనులలో వారు బిజీగా ఉన్నారేమో అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు కాబోయే భార్యతో కలిసి బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం టూర్ వేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నెల 8న అఖిల్ పుట్టినరోజు కావడంతో స్పెషల్‌గా పుట్టినరోజు వేడుకలు జరుపుకొనేందుకే ఇద్దరు మంచి ప్లేస్‌కి వెళుతున్నారేమో అని, ఇదే అఖిల్ లాస్ట్ బ్యాచిలర్ బర్త్ డే పార్టీ అవుతుందేమో అని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. గతంలో అఖిల్ ఓ అమ్మాయితో నిశ్చితార్థం జరుపుకున్న విషయం తెలిసిందే. తనని పెళ్లి చేసుకుంటాడు అనుకునే లోపు వారిద్దరు బ్రేకప్ చెప్పుకున్నారు. ఇక అఖిల్ చివరిసారిగా ఏజెంట్ చిత్రంతో ఆడియన్స్‌ని అలరించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఇక అఖిల్ కొత్త ప్రాజెక్ట్ ఏంటనేది ఇప్పటి వరకు తెలియజేయలేదు. అయితే అఖిల్ బర్త్ డే సందర్భంగా అప్ డేట్ రానుందని పోస్ట్ పెట్టారు నిర్మాత నాగవంశీ. 'వినరో భాగ్యము విష్ణుకథ' ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. అఖిల్ బర్త్ డే సందర్భంగా ఈ నెల 8న అధికారిక ప్రకటన రాబోతోంది. అదే రోజున ఫస్ట్ లుక్ కూడా రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రానికి 'లెనిన్' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. గ్రామీణ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రూపొందనుందని సమాచారం. ఇందులో శ్రీలీల కథానాయిక అని అంటున్నారు.

# ఒమన్‌లో విజయ్, రష్మిక ఎంజాయ్

గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్ధమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు. తమ ప్రేమ గురించి విజయ్ దేవరకొండ ఇలా క్లూ ఇచ్చాడని, వీలైనంత తొందరలోనే వారి రిలేషన్ షిప్‌కి సంబంధించి పూర్తి క్లారిటీ అయితే వస్తుందని నెటిజన్స్ అంటున్నారు. సినిమాల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ హీరోగా జెర్సీ మళ్ళీరావా సినిమాల ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో 'కింగ్‌డమ్ చిత్రం రూపొందుతుంది. కొద్ది రోజుల క్రితం సినిమాకి సంబంధించిన టీజర్ విడుదల కాగా, ఇది సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సారి విజయ్ దేవరకొండ ఎలాగైన పాన్ ఇండియా హిట్ కొట్టడం కన్ఫర్మ్ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక చివరిగా సికందర్ చిత్రంతో పలకరించిన రష్మిక ఇప్పుడు నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్ ఫ్రెండ్' చేస్తున్నారు.



# ఏజ్‌గ్యాప్‌పై కౌంటరిచ్చిన మాళవిక



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు ప్రకటిస్తూ మాళవిక మోహనన్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. దీంత ఆమె పోస్ట్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. మోహన్‌లాల్, మాళవిక మధ్య వయస్సు వ్యత్యాసం గురించి కామెంట్స్ చేశారు. దీంతో తన గురించి వచ్చిన నెగిటివ్ కామెంట్స్ పై మాళవిక తీవ్రంగా స్పందించింది. "నువ్వు ఇలా మనుషులను ఎలా తూకం వేస్తావో తెలుసా?" అంటూ కౌంటరిచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. మాళవిక మోహనన్, నటుడు మోహన్ లాల్ తో కలిసి సినిమా సెట్స్ పై ఫోటోస్ పంచుకుంది. మోహన్‌లాల్ సర్ సత్యన్ సర్ వంటి ప్రముఖుల నుండి నేను చాలా నేర్చుకున్నాను. సినిమాలో వాళ్ళు మ్యాజిక్ చేసే విధానం నన్ను ఆకట్టుకుంది అంటూ రాసుకొచ్చింది. చాలా ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేశానని, తెక్కడిలోని అందమైన కొండలు, తేయాకు తోటలలో సంతోషంగా ఒక నెల గడిపానని తెలిపింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది.



## 'ఉప్పెన' బ్యూటీకి టాలీవుడ్ సెకెండ్ ఛాన్స్!

నేచురల్ స్టార్ నాని ప్యారడైజ్ ఆన్ సెట్స్ కి వెళ్లకుండా గ్లింప్స్ తో ఏ రేంజ్ లో షేక్ చేస్తోందో తెలిసిందే. నాని మాస్ లుక్....గ్లింప్స్ తో అంచనాలు తారా స్థాయికి చేరిపోయాయి. శ్రీకాంత్ ఓదెల నాని ని ఎలా చూపించబోతున్నాడు? అన్న ఆసక్తి అంతకంతకు పెరిగిపోతుంది. అయితే ఇందులో హీరోయిన్ ఎవరు? అన్నది ఇంతవరకూ క్లారిటీ లేదు. ఫోకస్ అంతా నాని రోల్ వైపు ఉండటంతో ఇప్పటి వరకూ ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. చిత్రీకరణ మొదలవుతోన్న నేపథ్యంలో హీరోయిన్ పై ఆసక్తి మొదలైంది. ఈ నేపథ్యంలో నానికి జోడీగా చాక్లెట్ బ్యూటీ కృతిశెట్టిని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ రాసిన పాత్రకు కృతిశెట్టి పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందట. దీంతో ఆమె ఎంట్రీ దాదాపు ఖాయమైనట్లే తెలుస్తోంది. కృతిశెట్టికిది గొప్ప అవకాశమనే చెప్పాలి.%-% ఉప్పెన%-% తర్వాత అమ్మడు కొన్ని సినిమాలు చేసినా కలిసి రాలేదు. దీంతో కోలీవుడ్ కి వెళ్లిపోయింది. అక్కడా పరిస్థితి నత్త నడకనే సాగుతోంది. టాలీవుడ్ లో ప్రయత్నాలు చేస్తున్నా రావడం లేదు. సరిగ్గా ఇలాంటి టైమ్ లో ప్యారడైజ్ లో శ్రీకాంత్ ఛాన్స్ ఇవ్వడం ఇంట్రెస్టింగ్ గా మారింది. కృతి శెట్టి మంచి పెర్ఫార్మర్ అని తొలి సినిమా 'ఉప్పెన'తోనే ప్రూవ్ చేసింది. కానీ కాలం కలిసి రాకపోవడంతో స్టార్ లీగ్ లో చేరలేకపోయింది. కానీ ఇప్పుడా సెకెండ్ ఛాన్స్ మళ్లీ వచ్చింది. భారీ హైప్ ఉన్న చిత్రంలో ఛాన్స్ అందుకున్న నేపథ్యంలో కృతి పేరు టాలీవుడ్ లో మళ్లీ మారు మ్రోగుతోంది. ఈ సినిమా లైన్ లో ఉండగా కొత్త అవకాశాలు వచ్చే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం కోలీవుడ్ లో మూడు సినిమాలు చేస్తోంది. మూడు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. ఇంతలోనే టాలీవుడ్ ఛాన్స్ తలుపు తట్టింది.

# బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు

బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్దు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463